క్లుప్తంగా

పారిశుద్ధ్య కార్మికులకు సత్కారం



అయిజ: పార్టీ పిలుపు మేరకు పలు సేవా కార్యక్రమాల్లో భాగంగా పట్టణంలోని మున్సిపల్ కార్మికులను గురువారం బీజేపీ నాయకుడు జలగరి అశోక్ శాలువా, పూలమాలలతో సత్కరించారు. నూతన వస్త్రాలు, స్వీట్లు అందజేశారు. కార్యక్రమంలో కార్మికులు సుందరరాజు, జాన్ తదితరులు పాల్గొన్నారు.

ఆలయ నిర్మాణానికి శ్రీకారం



అయిజ: మండలంలోని వెంకటాపురం, కిష్టాపురం గ్రామాల మధ్య నిర్మిస్తున్న గ్రామ దేవత సవారమ్మ ఆలయం నిర్మాణం పనులను గురువారం గ్రామస్తులు ప్రారంభించారు. ఆలయ గర్భగుడి గడపను ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

అలంపూర్ ఆలయాల్లో ప్రత్యేక పూజలు



అలంపూర్: అలంపూర్ క్షేత్ర ఆలయాలను ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ ఉపాధ్యక్షుడు తడక జగదీశ్వర్‌గుప్తా సతీసమేతంగా శుక్రవారం దర్శించుకొన్నారు. ఈ సందర్భంగా వారు బాలబ్రహ్మేశ్వరస్వామి జోగుళాంబ అమ్మవారి ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. అర్చక స్వాములు తీర్థప్రసాదాలను అందజేసి ఆశీర్వచనం పలికారు. కార్యక్రమంలో మేదిన రామలింగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

లాల్ బహదూర్‌శాస్త్రికి ఘన నివాళి



గద్వాలటౌన్: మాజీ ప్రధాని, దివంగత లాల్‌బహదూర్‌శాస్త్రి జయంతి వేడుకలు రాజకీయ, వివిధ సంఘాల నాయకులు గురువారం ఘనంగా నిర్వహించారు. స్థానిక రాజీవ్‌మార్గ్ రోడ్డులోని ఆయనన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. బీజేపీ ఆధ్వర్యంలో పార్టీ జిల్లా అధ్యక్షుడు రామాంజనేయులు పూలమాల వేశారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నిరుపయోగంగా జైభీం పార్కు



అమరచింత: మున్సిపాలిటీలోని నాలుగో వార్డులో ఏర్పాటు చేసిన పట్టణ ప్రకృతివనం-జై భీం పార్కులో మురుగు నిల్వ ఉండటంతో దుర్గంధం వెదజల్లుతుందని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మూడేళ్ల కిందట ఏర్పాటు చేసిన పార్కులో కనీస వసతులు లేవని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి ప్రజలకు ఉపయోగపడే విధంగా పూల, పండ్ల మొక్కలు, క్రీడలకు సంబంధించిన సామగ్రి ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

నేడు మంత్రి వాకిటి శ్రీహరి పర్యటన

ఆత్మకూర్: రాష్ట్ర క్రీడలు, యువజన, పశుసంవర్ధక శాఖ మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి శనివారం ఆత్మకూర్‌లో పర్యటించనున్నట్లు మార్కెట్ కమిటీ చైర్మన్ రహ్మతుల్లా, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పరమేష్, యువజన కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు తులసీరాజ్, పట్టణ అధ్యక్షుడు నల్లొండ శ్రీనులు తెలిపారు. జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల నేపథ్యంలో అభ్యర్థుల ఎంపిక నిమిత్తం స్థానిక కాంగ్రెస్ కార్యాలయంలో శనివారం ఉదయం 10 గంటలకు సమావేశం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మంత్రితో పాటు పార్టీ జిల్లా అధ్యక్షుడు రాజేంద్రప్రసాద్ పలువురు హాజరవనున్నట్లు పేర్కొన్నారు. మండలంలోని కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొనాలని కోరారు.



ఎర్రవల్లిలో దుర్గమ్మను ఊరేగిస్తున్న భక్తులు



పెద్దచింతరేవులలో పల్లకీసేవలో భక్తులు



కేటీదొడ్డి మండలం వెంకటాపురంలో..



శాంతినగర్‌లో పూజలు నిర్వహిస్తున్న భక్తులు



మల్లకల్‌లో శమీవృక్ష పూజ

వైభవంగా దసరా వేడుకలు

సాక్షి నెట్‌వర్క్: జిల్లా వ్యాప్తంగా దసరా వేడుకలు గురువారం అంగరంగ వైభవంగా జరుపుకున్నారు. పండుగ రోజు పలు ఆలయాల్లో భక్తులతో కిటకిటలాడాయి. భక్తులు అమ్మవారిని దర్శించుకొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. అనంతరం సాయంత్రం వేళ శమీవృక్షం వద్దకు వెళ్లి పూజలు చేసి రథోత్సవాలను నిర్వహించారు. పలువురు ఆయుధాలు, వాహనాలకు ప్రత్యేక పూజలు చేశారు.

■ ధరూరు మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని ఆయా గ్రామాల్లోని ఆలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. పెద్దచింతరేవుల ఆంజనేయస్వామి ఆలయంలో పల్లకీ సేవా జరిపించారు. కార్యక్రమంలో ఈఓ కవిత, ధర్మకర్త గిరిరావు, అర్చకులు భీంసేనాచార్యులు, కిష్టాచార్యులు తదితరులు పాల్గొన్నారు.

■ మల్దకల్ పోలీసుస్టేషన్‌లో ఆయుధాలకు ప్రత్యేక పూజలు చేశారు. ఆదిశిలా క్షేత్రంలో స్వామివారి పల్లకీ సేవ వైభవంగా సాగింది.

■ మానవపాడు మండలంలోని చెన్నిపాడు, అమరవాయి గ్రామాల్లో దుర్గమ్మ ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. కోలాటాలు, నృత్యాలతో పురవీధుల గుండా ఊరేగింపు నిర్వహించారు.

■ ఉండవెల్లి మండల కేంద్రంలో జమ్మిచెట్టుకు పూజలు చేశారు. అనంతరం దుర్గామాతకు చివరి రోజు ప్రత్యేక కుంకుమార్చన తదితర క్రతువులు నిర్వహించారు.

■ అయిజ మండల కేంద్రం, వివిధ గ్రామాల్లో అమ్మవారి ఆలయాల్లో భక్తులు పెద్ద ఎత్తున పూజలు చేశారు. దసరా పండుగ రోజు అమ్మవారు నిజరూప దర్శనం ఇచ్చారు.

■ కేటీదొడ్డి మండలంలోని వెంకటాపురంలో వెలసిన శ్రీపాగుంట లక్ష్మీవేంకటేశ్వరస్వామి ఆలయంలోని దసరా వేడుకలు వైభంగా సాగాయి. ఆలయంలో శమీవృక్షం వద్ద భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. అదే విధంగా గంగన్‌పల్లిలో దసరా సందర్భంగా బతుకమ్మ సంబరాలు నిర్వహించారు.

■ ఎర్రవల్లి మండల పరిధిలోని ఆయా గ్రామాల్లో దసరా పండుగ ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. దుర్గమ్మ విగ్రహాలకు ప్రత్యేక పూజలు చేసి బీచుపల్లి వద్ద నిమజ్జనం చేశారు.

■ ఉండవెల్లి మండల కేంద్రంలోని అనసూయమ్మ కాలనీ, అంబేద్కర్ కాలనీల్లో ఏర్పాటు చేసిన అమ్మవార్లకు దసరా రోజు ప్రత్యేక పూజలు చేసి నిమజ్జనం చేశారు.

■ వడ్డేపల్లి మున్సిపాలిటీ, మండల పరిధిలోని ఆయా గ్రామాల్లో విజయదశమి పర్వదినాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఆయుధ పూజ, శమీవృక్షం వద్ద పూజలు చేశారు.



ఎర్రవల్లి కూడలిలో బతుకమ్మ ఆడుతున్న మహిళలు



అయిజ కాళికాదేవి ఆలయంలో..



కేటీదొడ్డి మండలం గంగన్‌పల్లిలో బతుకమ్మలో చిన్నారులు



చెన్నిపాడులో జమ్మిచెట్టు వద్ద ప్రత్యేక పూజలు



ఉండవెల్లిలో అమ్మవారి ఊరేగింపులో పాల్గొన్న గ్రామస్తులు

పథకాల అమలుపై పర్యవేక్షణ



తుమ్మలచెర్వులో రైతులతో మాట్లాడుతున్న సంయుక్త కార్యదర్శి, అధికారులు

గట్టు: ఆస్పిరేషన్ బ్లాక్‌లో భాగంగా మండలంలోని వివిధ గ్రామాల్లో పశువులకు అందిస్తున్న టీకాల కార్యక్రమాన్ని శుక్రవారం భారత ప్రభుత్వం పశుసంవర్ధక, పాల ఉత్పత్తుల శాఖ సంయుక్త కార్యదర్శి గురుమూర్తి పరిశీలించారు. తుమ్మలచెర్వు, జోగన్‌గట్టు, తారాపురం, యల్లందొడ్డి గ్రామాల్లో ఆయన పర్యటించారు. ఆయా గ్రామాల రైతులతో సమావేశమై సమస్యలు తెలుసుకున్నారు. పశువుల టీకా అమలు కార్యక్రమం ఆరా తీశారు. కృత్రిమ గర్భధారణ, గోపాలమిత్ర, పథకాల పురోగతిని సమీక్షించారు. రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులపై కేంద్ర ప్రభుత్వానికి నివేదికను సమర్పించనున్నట్లు తెలిపారు. భవిష్య భారత్ సీఎస్‌సీ కేంద్రాల పనితీరును పరిశీలించి, రైతులకు అందిస్తున్న సేవలను అభినందించారు. కార్యక్రమంలో జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి వెంకటేశ్వర్లు, ఎంపీడీఓ చెన్నయ్య, వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్లు డాక్టర్ నవీన్‌చంద్ర, డాక్టర్ ప్రియాంక, నీతి ఆయోగ్ కోఆర్డినేటర్ అఫ్జల్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు సేవాదృక్పథాన్ని అలవర్చుకోవాలి



మాట్లాడుతున్న హెచ్‌ఎం వెంకటేశ్వర్లు

గద్వాల: ఎన్‌ఎస్‌ఎస్ వలంటీర్లు సేవాభావ దృక్పథాన్ని అలవర్చుకోవాలని కొత్తపల్లి ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వెంకటేశ్వర్లు అన్నారు. శుక్రవారం మండలంలోని కొత్తపల్లి, గుంటిపల్లిలో గద్వాల ప్రభుత్వ జూనియర్ కాలేజీ(కోఎడ్యుకేషన్) ఎన్‌ఎస్‌ఎస్ క్యాంప్ యూనిట్-1, 2 శీతాకాల శిబిరాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు మాట్లాడుతూ.. నిరక్ష్యరాసులకు అక్ష్యరాస్యత ప్రాధాన్యత తెలియజేసి వారికి విద్యపై అవగాహన కల్పించాలన్నారు. అదే విధంగా మత్తు పదార్థాలకు బానిసలు కాకుండా వాటి నుంచి కలిగే దుష్ప్రభావాలను వివరించి చైతన్యపర్చాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారులు పవన్‌కుమార్, వీరేషం, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

రాజకీయాల్లో భాగస్వామ్యం కావాలి



కొండేరులో మాట్లాడుతున్న బీజేపీ జిల్లా అధ్యక్షుడు రామాంజనేయులు

ఎర్రవల్లి: యువత దేశ రాజకీయాల్లో భాగస్వామ్యం కావాలంటూ ప్రధాని మోదీ పిలుపునిచ్చారని బీజేపీ జిల్లా అధ్యక్షుడు రామాంజనేయులు అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని కొండేరులో పార్టీ మండలాధ్యక్షుడు జగదీష్‌రెడ్డి ఆధ్వర్యంలో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వివిధ పార్టీలకు చెందిన 50 మంది యువకులను కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం రామాంజనేయులు మాట్లాడుతూ.. కేంద్రంలో మోదీ పాలన చూసి యువత స్వచ్ఛందంగా పార్టీలోకి చేరుతున్నట్లు తెలిపారు. పేద ప్రజల అభ్యున్నతి కోసం కేంద్ర ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని పేర్కొన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో గ్రామ గ్రామాన కేంద్ర ప్రభుత్వ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. బీజేపీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నాయకులు మల్లేష్, విజయ్, మహేష్, పరుశరాం, నరేష్, మహేష్, రాముడు, బీసన్న, తదితరులు పాల్గొన్నారు.

బీజేపీలో చేరిన నాయకులు

శాంతినగర్: వడ్డేపల్లి మండల పరిధిలోని తనగలకు చెందిన నాయకులు గురువారం బీజేపీలో చేరారు. బీజేపీ మండల అధ్యక్షుడు నాగరాజు, జిల్లా మాజీ అధ్యక్షుడు రామచంద్రారెడ్డి ఆధ్వర్యంలో వందమంది కార్యకర్తలు చేరారు. పార్టీలో చేరిన వారికి బీజేపీ మాజీ జిల్లా అధ్యక్షుడు రామచంద్రారెడ్డి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

సమానత్వం కోసం పోరాటం



అలంపూర్‌లో కేవీపీఎస్ జెండాను ఆవిష్కరిస్తున్న మండల అధ్యక్షుడు వెంకటస్వామి



మానవపాడులో..

అలంపూర్: సమాజంలో సమానత్వం కోసం పోరాటం చేయాలని యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి మద్దిలేటి అన్నారు. పట్టణంలో కేవీపీఎస్ 28వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా కేవీపీఎస్ మండల అధ్యక్షుడు వెంకటస్వామి కేవీపీఎస్ జెండా ఆవిష్కరించారు. మద్దిలేటి మాట్లాడుతూ.. సమాజంలో దళితులు ఎదుర్కొంటున్న సామాజిక సమస్యలపై సమరసింహాల వలే పోరాటం చేయాలన్నారు. 78 ఏళ్ల స్వతంత్ర భారతంలో నేటికీ దళితులపై అంటరానితనం, కుల వివక్ష కొనసాగుతుందన్నారు. ఆత్మగౌరవం, సమానత్వంతో జీవించే రోజు కోసం పోరాటం చేయాల్సిన బాధ్యత సామాజిక సంఘాలపై ఉందని పేర్కొన్నారు. ప్రజా నాట్యమండలి జిల్లా కార్యదర్శి ఆశన్న, కేవీపీఎస్ నాయకులు నరసింహ్మ, మౌలాలి పాల్గొన్నారు.

కుల నిర్మూలన లక్ష్యం

మానవపాడు: ఆత్మగౌరవం, సమానత్వం, కుల నిర్మూలన లక్ష్యాల సాధన కోసం కేవీపీఎస్ ఏర్పాటైందని కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రాజు అన్నారు. అక్టోబర్ 2 నుంచి 8 వరకు కేవీపీఎస్ సామాజిక ఉద్యమ ప్రస్తావన వేడుకల సందర్భంగా మండలాలు, గ్రామాల్లో జెండాలు ఆవిష్కరించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు మధు, ప్రభాకర్, రంగన్న, శేఖర్, గోపి, వెంకటేష్, గౌస్, గిడ్డన్న తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ముగ్గురికి గాయాలు

మానవపాడు: అంతర్రాష్ట్ర రహదారిపై బైక్‌పై వస్తుండగా బైక్ చక్రంలో చీర కొంగు చుట్టుకొని కిందపడి పలువురికి గాయాలైన ఘటన మండలంలోని కలుకుంట్ల శివారులో గురువారం చోటుచేసుకుంది. స్థానికులు కథనం మేరకు.. వడ్డేపల్లి మండలం శాంతినగర్‌కు చెందిన జయన్న, కుమార్తె బేబి, మనవడు అఖిల్‌లను దసరా పండుగకు కర్నూలు నుంచి బైక్‌పై వస్తుండగా మండలంలోని కలుకుంట్ల శివారు ప్రాంతంలో చక్రంలో చీర కొంగు చుట్టుకొని కిందపడ్డారు. ప్రమాదంలో జయన్నకు తీవ్రగాయాలు బేబీ, అఖిల్‌కు స్వల్ప గాయాలయ్యాయి. గాయపడిన వారిని 108లో అంబులెన్స్‌లో కర్నూలు ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు.

పొలం గెట్ల విషయంలో ఘర్షణ

మల్దకల్: మండలంలోని తాటికుంట గ్రామంలో అన్నదమ్ముల మధ్య నెలకొన్న భూ వివాదంలో శుక్రవారం ఘర్షణ జరిగింది. పూర్తి వివరాలు.. గ్రామానికి చెందిన మాలరాజు, చెన్నయ్య అన్నదమ్ములు. ఇద్దరి మధ్య కొంత కాలంగా పొలం గెట్ల పంచాయితీ నడుస్తోంది. ఈ క్రమంలో పొలం దగ్గరకు వెళ్లిన రాజుపై చెన్నయ్య దాడికి పాల్పడ్డాడు. దాడిలో రాజు తీవ్రంగా గాయపడ్డాడు. రాజును చికిత్స నిమిత్తం కుటుంబ సభ్యులు గద్వాలకు తరలించారు. అనంతరం మల్దకల్ పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు బాధితుడు రాజు తెలిపారు.

విభేదాలకు తావులేకుండా చూసుకోవాలి



ధరూరులో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బండ్ల

ధరూరు: రానున్న స్థానిక సంస్థల ఎన్నికలకు ప్రతి కార్యకర్త సిద్ధంగా ఉండాలని ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి అన్నారు. శుక్రవారం జాంపల్లిలో మండల ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. సేవా దృక్పథంతో ముందుకు వచ్చే వారికి అవకాశం కల్పిస్తామన్నారు. గ్రామాల్లో విభేధాలకు తావు లేకుండా ఉండే విధంగా చూసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో నాయకులు శ్రీనివాస్ రెడ్డి, సుదర్శన్‌రెడ్డి, డీఆర్ విజయ్‌కుమార్, రఘువర్ధన్‌రెడ్డి, వెంకట్రామిరెడ్డి, విజయభాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కలిసి మెలిసి పనిచేయాలి

కేటీదొడ్డి: స్థానిక సంస్థల ఎన్నికలల్లో అందరూ కలిసి మెలిసి పని చేయాలని ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని కార్యకర్తల సమావేశానికి ఆయన హాజరై మాట్లాడారు. కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ హనుమంతు, నాయకులు రాజశేఖర్, రామకృష్ణనాయుడు, ఉరుకుందు, టీచర్ గోవిందు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

సన్మార్గంలో నడిస్తేనే మనిషికి మోక్షం



వాక్య సందేశమిస్తున్న డానియేల్ బెహరా

ధరూరు: సన్మార్గంలో నడిస్తేనే మోక్షమని కర్నూలు విశ్వవాణి రేడియో ప్రసంగీకులు రెవ. డానియేల్ బెహరా అన్నారు. గురు, శుక్రవారాల్లో మండల పరిధిలోని మార్లబీడులో ఎంబీ హెర్మోను సంఘం ఆధ్వర్యంలో రెండు రోజుల పాటు 2వ సువార్త విజ్ఞాన మహాసభలను నిర్వహించారు. ఈ సందర్భంగా రెండో రోజు శుక్రవారం రాత్రి ముగింపు సభలోఆయన క్రైస్తవులకు వాక్య సందేశం చేశారు. కార్యక్రమంలో సిస్టర్ మెర్లిన్, సిస్టర్ సంధ్యారాణి, పాస్టర్ సామయేలు, క్రైస్తవులు తదితరులు పాల్గొన్నారు.

గాంధీ చూపిన బాటలో నడవాలి

కేటీదొడ్డి/అయిజ/ధరూరు/ఇటిక్యాల/ఎర్రవల్లి/అయిజ/శాంతినగర్: మహాత్మాగాంధీ జయంతి సందర్భంగా కేటీదొడ్డి మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యలయంలో జీపీఓ భీమయ్య ఆధ్వర్యంలో గురువారం గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా భీమయ్య మాట్లాడుతూ.. గాంధీ జీవితం ప్రతి ఒక్కరికి ఆదర్శమన్నారు. ఆయన చూపిన బాటలోనే నడవాలని సూచించారు. కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

■ అయిజ మండల కేంద్రం, వివిధ గ్రామాల్లో గాంధీ జయంతి వేడుకలను వివిధ పార్టీలు, సంఘాల నాయకులు ఘనంగా నిర్వహించారు. ఆయన విగ్రహాలు, చిత్రపటాలకు పూలమాలలువేసి నివాళులర్పించారు.

■ ధరూరు మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయ ఆవరణలోని గాంధీ విగ్రహానికి ఎంపీడీఓ కార్యాలయ సిబ్బంది పూలమాల వేసి నివాళులర్పించారు. అదే విధంగా మండల బీఆర్‌ఎస్ నాయకులు పూలమాల వేశారు. కార్యక్రమంలో నాయకులు రాజారెడ్డి, ప్రతాప్, సీతారాములు, వెంకటేష్ నాయుడు, అబ్రహం, దేవదాసు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

■ ఇటిక్యాల తహసీల్దార్ కార్యాలయంలో ఆర్ఐ మధు రెవెన్యూ సిబ్బందితో కలసి మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

■ ఎర్రవల్లి మండలం కోదండాపురంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నీలి శ్రీనివాసులు, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు వెంకటేష్‌యాదవ్ గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు సోమనాద్రి, యువరాజు, లక్ష్మీనారాయణ, మధునాయుడు, అల్లబకాష్, వెంకటేష్, బీచుపల్లి, ఈదన్న తదితరులు పాల్గొన్నారు.

■ అయిజ మండల కేంద్రంలో కాంగ్రెస్ నాయకులు, పీఆర్‌టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి వేణుగోపాల్ ఆధ్వర్యంలో గురువారం గాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు లోకరెడ్డి, రవి, మద్దిలేటి, రవి, దాము, అంజి, బుచ్చిరెడ్డి, కృష్ణ, రఘువీర్‌సింగ్ తదితరులు పాల్గొన్నారు.

■ వడ్డేపల్లి మండల పరిధిలోని ఆయా గ్రామాల్లో బీజేపీ ఆధ్వర్యంలో జాతిపిత చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో నాయకులు మధుసూదన్‌గౌడ్, నాగరాజు, వెంకటేశ్వర్లు, హరికృష్ణ, నరసింహ, రవిగౌడ్ తదితరులు పాల్గొన్నారు.



కోదండాపురంలో గాంధీ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు



అయిజలో..



శాంతినగర్‌లో ..



ఇటిక్యాలలో..



ధరూరులో ..



కేటీదొడ్డిలో..



ఉండవెల్లిలో..